క్లుప్తంగా

కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కు అందజేత

మామునూరు: ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ మృతి చెందిన టీఎస్ఎస్పీహెడ్ కానిస్టేబుల్ గుగులోతు బాలాజీ కుటుంబాన్ని ఆదివారం పోలీస్ సొసైటీ ప్రతినిధులతో కలిసి అధ్యక్షుడు జలగం రమేశ్ పరామర్శించారు. అనంతరం మృతుడి కుటుంబానికి రూ.2.26 లక్షల చెక్కును ఆయన అందజేశారు. మీ కుటుంబానికి పోలీసు సొసైటీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట కానిస్టేబుళ్లు వీరస్వామి, రాజు గౌడ్, ఫయాజ్, శ్రీనివాస్, సమ్మయ్య, కుమారస్వామి, మధు, సారంగపాణి, బాబులాల్, కేఎస్ నాయుడు ఉన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అప్పగింత

మడికొండ: మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న సెల్ ఫోన్లను ఆదివారం స్టేషన్ హౌజ్ ఆఫీసర్ కిషన్ అందజేశారు. గ్రామానికి చెందిన బోగి కుమారస్వామి, శంకరయ్య, వీరస్వామి, జితేందర్, ప్రవీణ్, వారి సెల్‌ఫోన్లను వారికి స్టేషన్‌లో అందజేశారు. వారి వివరాలను నమోదు చేసి ఫోన్లను అందించారు. ఎస్సై రాజబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

108 నైవేద్యాల సమర్పణ



హన్మకొండ: హనుమకొండ గోకుల్‌నగర్‌లో గోకుల్ గజానన మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం 108 నైవేద్యాలు సమర్పించారు. గోకుల్‌నగర్ మహిళలు పాల్గొన్నారు.

జలకాలుష్యం లేకుండా నిర్వహించుకుందాం



విద్యారణ్యపురి: జలకాలుష్యం లేని వినాయక నిమజ్జనం నిర్వహించుకుందామని సైకిల్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగా గోపాల్‌రెడ్డి కోరారు. ఆదివారం హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్ నుంచి ప్రతాపరుద్రకాలనీ, రాంనగర్‌కాలనీలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి పి అనంత్, కోశాధికారి పి.రమేష్, పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజ



హసన్‌పర్తి: నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని సరస్వతి పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఎర్రగట్టుగుట్ట సమీపంలోని బస్వారెడ్డి టౌన్‌షిప్‌లో ఈ కార్యక్రమం జరిగింది. హారిక-సాంబమూర్తి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో టౌన్‌షిప్ విఘ్నేశ్వర భక్తమండలి ఉపాధ్యక్షుడు విక్రమ్, స్థానికులు సాంబశివరావు, పాపయ్య, రవీందర్, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖోఖో రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఖిలా వరంగల్: ఈనెల 13 నుంచి 15 వరకు మౌలాలిలో రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 34వ సబ్ జూనియర్ పోటీల్లో రంగశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు కేదారి కేశిత్, అజీమ్ బాబు సత్తాచాటారు. ఆదివారం క్రీడా ముగింపు సమావేశంలో నిర్వాహకుల చేతుల మీదుగా క్రీడాకారులు మెమొంటో, ప్రశంసపత్రాన్ని అందుకున్నారు. ఫిజికల్ డైరెక్టర్ నా రాయణ, క్రీడాకారులను ఉపాధ్యాయులు అభినందించారు.

తైక్వాండో పోటీల్లో శరిష్మ..



ఖిలా వరంగల్: ఈనెల 10 నుంచి 13 వరకు తమిళనాడులోని శివగంగాయి జిల్లా కారగుడిలో జరిగిన సీబీ ఎస్ఈ సౌత్ జోన్ తైక్వాండో పోటీల్లో అండర్-17 బాలికల విభాగంలో వరంగల్ గణేష్‌నగర్‌కు చెందిన గంట వేణుగోపాల్ కూతురు శరిష్మ ప్రతిభ కనబర్చింది. ఆదివారం శరిష్మను ఆ కాలనీ అభివృద్ధి సంఘం అధ్యక్షుడు విజయ్, వెంకట్‌రెడ్డి, ప్రసాద్, అశోక్, కాలనీవాసులు అభినందించారు.



వివేకానంద కాలనీలో అన్నదానం ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్



శ్రీనివాసకాలనీలో కుంకుమ పూజ చేస్తున్న మహిళలు



హసన్‌పర్తి: పూజలు చేస్తున్న భక్తులు

అన్నదానాలు.. కుంకుమ పూజలు

వరంగల్, హనుమకొండ, కాజీపేట నగరాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు ఆదివారం ప్రతివీధిలో అన్నదానాలను ఉత్సవ మండళ్లు ఏర్పాటు చేశాయి. మహిళలు సామూహికంగా పెద్ద ఎత్తున కుంకుమ పూజలు నిర్వహించారు. నేడు ఊరేగింపులతో వినాయకుని ప్రతిమలు తీసుకువెళ్లేందుకు నిర్వాహకులు సన్నద్ధం అవుతున్నారు. కాజీపేట రైల్వే డీజిల్ కాలనీలోని గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీకృష్ణ మ్యూజికల్ అండ్ డాన్స్ స్కూల్ భ్రమరాంబిక బృందం వారిచే కూచిపూడి నృత్యప్రదర్శన జరిగింది. కార్యక్రమంలో నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

– సాక్షి, నెట్‌వర్క్



పోచమ్మమైదాన్ జంక్షన్‌లో పూజలు చేస్తున్న మహిళలు



హన్మకొండ చౌరస్తా : రాయపురలో..



రామన్నపేట: అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



కాశిబుగ్గ: సిద్దయ్య హోటల్ వద్ద అన్నదానం చేస్తున్న వర్తక సంఘం సభ్యులు



ఖిలా వరంగల్ : అన్నదానం చేస్తున్న మాజీ కార్పొరేటర్ బిద్ది నాగరాజు



కాజీపేట రూరల్ : డీజిల్ కాలనీలో నృత్యప్రదర్శనలో చిన్నారులు



అల్లీపురంలో అన్నదానం చేస్తున్న నిర్వహణ కమిటీ సభ్యులు



మెట్టురామన్న కాలనీ రోడ్డు నంబర్-3లో పూజలు చేస్తున్న భక్తులు



హంటర్‌రోడ్డులోని అపార్ట్‌మెంట్‌లో 108 రకాల ప్రసాదాలు సమర్పించిన మహిళలు

దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన విశ్వేశ్వరయ్య

● ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



కాజీపేట అర్బన్ : విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నాయిని



హసన్‌పర్తి : విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

కాజీపేట అర్బన్ : సాంకేతిక రంగంలో విప్లవ మార్పును సృష్టించి భారతదేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నతుడు భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తెలిపారు. ఇంజనీర్స్ డే సందర్భంగా ఆదివారం హనుమకొండ జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోని విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఎమ్మెల్యే మాట్లాడారు. సమాజ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర ముఖ్యమైందని, మహానగర అభివృద్ధిలో భాగస్వామ్యం కనబరుస్తున్న ఇంజనీర్లకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ రాష్ట్ర పాలకమండలి సభ్యుడు ఈవీ.శ్రీనివాసరావు, ధర్మ శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారావు, శంకరయ్య, ఇజిగిరి సంఘ నాయకులు చంద్రశేఖర్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

నిట్‌లో ఇంజనీర్స్‌డే వేడుకలు

నిట్ వరంగల్‌లోని అంబేడ్కర్ లర్నింగ్ సెంటర్ ఆడిటోరియంలో ఆదివారం నిట్ అల్యూమ్ని ఆధ్వర్యంలో ఇంజనీర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇంజనీర్స్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా రిటైర్డ్ నిట్ ప్రొఫెసర్ పాండు రంగారావు హాజరై మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు పులి రవికుమార్, వెంకట్‌రెడ్డి, చంద్రగిరి శ్రీనివాస్, ఆనంద్‌కిషోర్, వేణువినోద్, అల్యూమ్ని ప్రతినిధులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి: భారతరత్న అవార్డు గ్రహీత, సాగునీటి నిపుణుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతగట్టు క్యాంప్‌లోని విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సీ.హెచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, రమేష్, రాజ్‌కుమార్, వెంకటేష్, రవికిరణ్, విఘ్నేష్ తదతితరులు పాల్గొన్నారు.

ముగిసిన కోటి జపదీక్షలు

కాజీపేట: స్థానిక స్వయంభు శ్రీశ్వేతార్కమూలగణపతి దేవాలయంలో ఆదివారం ఓం గం గణపతయే నమః అనే కోటి నామార్చన పూజలు ఘనంగా ముగిశాయి. కల్యాణోత్సవ, నవరాత్రోత్సవాల్లో భాగంగా గణపతి దీక్షా స్వాములు 24 గంటల పాటు చేపట్టిన ఎక్కాహం వేడుకలు కొనసాగాయి. గురుస్వామి ఐనవోలు రాధాకృష్ణశర్మ ఆధ్వర్యంలో ఓం గం గణపతియేనమః అనే నామాన్ని నిర్విఘ్నంగా పఠించారు. మహిళ భక్తులు శ్వేతార్కమూలగణపతి మూలమంత్రమును 108 సార్లు పారాయణం చేశారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు అయినవోలు వెంకటేశ్వర్లు శర్మ ఆధ్వర్యంలో సామూహికంగా మృత్యుంజయ హోమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తుమ్మ శ్రీనివాస్, దేవులపల్లి సదానందం, మణిదీప్, రవి, అచ్యుత్, సుధీర్, ఆర్యన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో ఎక్కాహం పారాయణం చేస్తున్న భక్తులు

నేడు 'మిలాద్ ఉన్ నబీ' వేడుకలు

ఖిలా వరంగల్: వరంగల్ కరీమాబాద్‌లోని ఉర్సు హజ్రత్ మాషూక్ రబ్బానీ దర్గాలో సోమవారం నిర్వహించే మిలాద్ ఉన్ నబీ వేడుకలు వైభవంగా నిర్వహించనున్నట్లు దర్గా పీఠాధిపతులు నవీద్‌బాబా, ఉబేద్‌బాబా తెలిపారు. ఆదివారం ఉర్సులో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సోమవారం మధ్యాహ్నం 12.30 ఉర్సు జాగీర్‌లోని హజ్రత్ మాషూక్ రబ్బానీ రహమతుల్లా అలై వారి దర్గా ప్రాంగణంలో ప్రత్యేక ప్రార్థనలు జరుపుతామని తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆసారే ముబారక్ ప్రజలకు చూపెట్టడం జరుగుతుందని వివరించారు.

CHANGE OF NAME
I, the undersigned **AJMERI SULTANA,** W/o: **MIRZA MAZHAR BAIG** (New Name), previously called **AJMERI SULTHANA,** D/o: **MOHAMMED JAFFER** (Old Name), R/o. 14-7-127, Charbowli, Warangal-506002, T.S. and solemnly declare.

గుండు చెరువు వద్ద కానరాని ఏర్పాట్లు

● నిమజ్జనానికి భక్తుల సన్నాహాలు
● పట్టించుకోని అధికారులు

ఖిలా వరంగల్: చారిత్రక ప్రసిద్ధి చెందిన గుండు చెరువుకు వినాయక నిమజ్జనానికి వందల ఏళ్ల చరిత్ర ఉంది. కుడా అధికారుల నిర్లక్ష్యంతో గుండు చెరువువద్ద నిమజ్జనానికి బల్దియా ఏర్పాటు చేయలేదు. దీంతో స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలు, వినాయక మండలి, ఉత్సవ కమిటీల అభ్యర్థన మేరకు ఆదివారం స్థానిక కార్పొరేటర్ బైరబోయిన ఉమ, మాజీ కార్పొరేటర్ బైరబోయిన దామోదర్ యాదవ్ ముందుకు వచ్చారు. నిమజ్జనానికి చకచకా ఏర్పాట్లు పూర్తి చేశారు. సీసీ కెమెరాలు బిగించారు. చెరువులో తెప్పలు ఏర్పాటు చేయించారు. నిమజ్జనానికి 30 మంది వలంటీర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బైరబోయిన దామోదర్ మాట్లాడుతూ వందల ఏళ్ల చరిత్ర గల గుండు చెరువులో నిమజ్జనాన్ని కుడా అధికారులు అడ్డుకోవడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వలంటీర్లు, స్థానిక ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లు పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ దామోదర్‌యాదవ్

సంక్షిప్త సమాచారం

17న రైతాంగ సాయుధ పోరాట వేడుకలు

కాజీపేట: తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలను జయప్రదం చేయడానికి కార్యకర్తలు సన్నద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.చుక్కయ్య పిలుపునిచ్చారు. పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం జరిగిన మండల ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల17న హనుమకొండలో రైతాంగ సాయుధ పోరాట ఉత్సవాలను జరిపించడానికి జిల్లా కమిటీ తగిన ఏర్పాట్లు చేస్తుందన్నారు. సమావేశంలో మండల కమిటీ సభ్యులు సాంబయ్య, ఇందిర, విమల, అనిత పాల్గొన్నారు.

కుక్కలతో జనం బెంబేలు

కాజీపేట: పట్టణంలోని పలు కాలనీల్లో వీధి కుక్కల సంచారం ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగింది. మునుపెన్నడూలేని విధంగా కుక్కలు కాలనీల్లో సంచరిస్తుండడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. బాటసారులు, వాహనదారుల వెంటపడి గ్రామసింహాలు కరుస్తున్నా పట్టించుకునే వారు లేకుండాపోయారనే విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. సిద్దార్థనగర్ కాలనీలోనే వారం రోజుల్లో ముగ్గురు కుక్కకాటుకు గురవడం చర్చనీయంశంగా మారింది. బాపూజీనగర్, డీజిల్‌కాలనీ, ప్రశాంత్‌నగర్, రైల్వే క్వార్టర్స్, సోమిడి, వెంకటాద్రినగర్, జామామసీద్ గల్లీలో కుక్కల బెడద ప్రమాదకరంగా తయారైందని స్థానికులు వాపోతున్నారు. నివారణకు చర్యలు చేపట్టాలంటూ ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించడంలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

రక్షణ కవచం మోకులు కార్మికులకు వరం

కాజీపేట : రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల ప్రయోజనాలు, ప్రాణాలను కాపాడటం కోసం మంజూరు చేసిన కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ మోకు కార్మికులకు ఒక వరంలాంటిదని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండలంలోని సోమిడి శివారులోని తాటివనంలో ఆది వారం గీత కార్మికులకు మోకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఏటా దాదాపు 600 ప్రమాదాలు జరుగుతుండగా 200 మందికిపైగా మరణిస్తుండటం బాధాకరమన్నారు. గీత వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న కార్మికులందరికీ రక్షణ కవచం కిట్లు అందించాలని కోరారు. గౌని సాంబయ్య, చిర్ర నర్సింగ్ గౌడ్, రాజేందర్, ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రత్యేక చట్టం చేయాలి



కాజీపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కులాంతర వివాహాలకు ప్రత్యేక చట్టం చేయాలని కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఆల్ ఇండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య డిమాండ్ చేశారు. నగరంలోని 63వ డివిజన్ అంబేడ్కర్ నగర్ కాలనీలో ఆదివారం పెరుమాండ్ల ప్రణయ్ 6వ సంస్మరణ సభను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి జిల్లా కన్వీనర్ తంపుల మొగిళితో కలిసి ప్రణయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలకర్ర శ్రీనివాస్, పోరిక ఉదయ్ సింగ్, రామస్వామి, కుమార్, శారద, రాణి, శ్యాంసన్ పాల్గొన్నారు.

శోభాయాత్రలో జాగ్రత్తలు మరువొద్దు

వరంగల్ అర్బన్ : ఆది దేవుడు బొజ్జ గణపయ్యను ఘనంగా ఆరాధించిన భక్తులు వీడ్కోలు పలికేందుకు సిద్ధమయ్యారు. మండపాల్లో విభిన్న రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చిన లంబోదరుని శోభా యాత్రకు సన్నాహాలు పూర్తయ్యాయి. చిన్నా పెద్ద తేడా లేకుండా వైభవంగా ఏకదంతుడిని సాగనంపే క్రమంలో ఆనందంలో ఏ క్షణమైనా విషాదంగా మారే పరిస్థితులు లేకపోలేదు. కొద్దిపాటి జాగ్రత్తలు పాటిస్తే విజయవంతంగా నిర్వహించుకోవచ్చు.

మార్కెట్‌లోకి అల్కాజర్ ఎస్‌యూవీ కారు



మార్కెట్‌లోకి అల్కాజర్ కారును విడుదల చేస్తున్న ఏసీపీ దేవేందర్‌రెడ్డి

కాజీపేట అర్బన్ : వరంగల్ ములుగురోడ్డులోని హేమ హ్యూండయ్ కారు షోరూంలో ఆదివారం నూతన అల్కాజర్ ఎస్‌యూవీ కారును షోరూం మేనేజింగ్ డైరెక్టర్ యుగంధర్, హన్మకొండ ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి, సీఐ సతీష్‌లు మార్కెట్‌లోకి విడుదల చేశారు. షోరూం నిర్వాహకులు మాట్లాడుతూ అల్కాజర్ కారు 6,7 సీటర్లతో పెట్రోల్ 14.99 లక్షలు, డీజీల్ 15.99లక్షలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో షోరూం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు శ్రీధర్, పృథ్వీ, ఆదిత్య, ఏజీఎం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన 'బైబిల్' ప్రదర్శన




బైబిల్ ప్రదర్శనకు హాజరైన క్రైస్తవులు

హన్మకొండ చౌరస్తా: హనుమకొండ పెద్దమ్మగడ్డ సమీపంలోని ఏఆర్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న యెహోవా సాక్షుల 'మంచి వార్త ప్రకటించండి' బైబిల్ ఆధారిత వీడియో ప్రదర్శన కార్యక్రమాలు ఆదివారంతో ముగిశాయి. చివరిరోజు యెహోవా సాక్షుల స్థానిక ప్రతినిధి జి.సంజయ్ కంగారుపెట్టే వార్తలు విన్నప్పుడు మనం ఎందుకు భయపడం? అనే అంశంపై బైబిల్ ఆధారిత ప్రసంగాలు, వీడియో ఆధారంగా ప్రేక్షకులకు వివరించారు. అనంతరం కన్వెన్షన్ చైర్మన్ పి.కుమార్‌రాజు ప్రస్తుత అల్లకల్లోలాకు కంగారుపెట్టే వార్తలకు భయపడకుండా జీవితంలో కష్టాలు వచ్చినప్పుడు తట్టుకుని ధైర్యంగా ఉండేందుకు ఆచరణాత్మక అంతర దృష్టి బైబిల్ సూత్రాల నుంచి నేర్చుకున్నాం అంటూ తన ప్రసంగంలో వివరించారు. మూడురోజుల పాటు నిర్వహించిన ప్రదర్శనకు 1033 మంది హాజరైనటు తెలిపారు.

మన అగ్రిటెక్‌లో ఉద్యోగావకాశాలు

వరంగల్: వ్యవసాయం ఆధునికీకరణ చేయడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన మన అగ్రిటెక్ సంస్థలో రైతులకు అవగాహన, సమాచారం అందించేందుకు ప్రతి గ్రామానికి ఒక మహిళా ఉద్యోగిని నియమించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు ఏనుమాముల మార్కెట్ ఆవరణలోని మన అగ్రిటెక్ సంస్థ ఎండీ పాశికంటి రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. సొంత గ్రామానికి చెంది ఇంటర్ పాసై 35 ఏళ్ల లోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ వినియోగం తెలిసి ఉన్న మహిళలకు ఉద్యోగ అవకాశం కల్పిస్తామన్నారు. వీరు పార్ట్ టైం, ఫుల్‌టైం పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఈనెల 17 నుంచి 21 వరకు ఏనుమాముల మార్కెట్ అపరాల యార్డు పక్కన గల సంస్థ కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు. అసక్తిగల వారు ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, 2 పాస్ ఫొటోలు, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్‌లు తీసుకురావాలన్నారు. గ్రామానికి ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుందని, ముందు వచ్చిన ఎంపికైన వారికి అవకాశం కల్పిస్తామన్నారు. ఇతర వివరాలు www.ma naaf-r-itec-h.com ద్వారా మెయిల్ పంపాలని కోరారు.









సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

వరంగల్ అర్బన్:
9951602875 | 9553955722
9010299096

Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

ఎల్. రాకేష్ వర్మ (SR) : 9885438059 (హన్మకొండ)
కె. సుధాకర్ (ACO) : 9177258410 (హన్మకొండ)
పి.చంద్రశేఖర్ (ACO) : 9963646944 (వరంగల్)
జి. రవియాదవ్ (ACO) : 9032782191 (కాజీపేట)